వరద ప్రాంతాల్లో ఎంపీ పర్యటన

నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని హామీ

పంటలను పరిశీలిస్తున్న ఎంపీ బలరాం నాయక్

ఏటూరునాగారం, సెప్టెంబర్ 6 : జిల్లాలో వరదనష్టం తీర్చేందుకు, గోదావరి ఒడ్డున కోతకు గురవుతున్న భూములకు నష్టపరిహారం చెల్లించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డిని కోరనున్నట్లు మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ తెలిపారు. మండలంలోని పలు వరద ముంపు ప్రాంతాలు, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో ఎంపీ బలరాంనాయక్ శుక్రవారం పర్యటించారు. పలు చోట్ల నష్టాన్ని పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరద కోత కు సుమారు 200 ఎకరాల పంట భూమి కో తకు గురైందని పలువురు రైతులు ఎంపీకి వివరించారు. చాలా చోట్ల రోడ్లు కూడా ధ్వంసమైనట్లు పేర్కొన్నారు. కొన్ని ప్రాం తాల్లో ఇండ్లల్లోకి వరద చేరి నష్టం వాటిల్లినట్లు తన దృష్టికి వచ్చిందని, ఇండ్లు కూలిన వివరాలపై సర్వే నిర్వహించి నష్ట పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తామన్నారు. ప్రజలు వ్యా ధుల బారిన పడకుండా పారిశుధ్య పను లు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు చిటమట రఘు, నాయకులు వావిలాల ఎల్లయ్య, ముక్కెర లాలయ్య, సరికొప్పుల శ్రీనివాస్, ఖలీల్, గౌస్, దే వేందర్, అక్షిత్, రియాజ్, నవీన్ పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు రుణమాఫీ జరగాలి

అధికారులతో సమావేశంలో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

మాట్లాడుతున్న కలెక్టర్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 6 : అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా లబ్ధిదారుల కుటుంబ సభ్యుల గ్రూపింగ్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, బ్యాంకర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలోని 32,009 మంది రైతులకు మూడు విడతల్లో రూ.203.91 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. మాఫీ కాని రైతులు 4,156 మంది ఉన్నారని, వారి కుటుంబ సభ్యుల సమాచారం లేనందున మాఫీ కాలేదన్నారు. సర్వే ప్రక్రియ జరుగుతున్నదని, ఇప్పటి వరకు రెండు వేల మంది విచారణ పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన రైతుల గ్రూపింగ్ ప్రక్రియ ఈ నెల 10 వరకు పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పకోవద్దని, లావాదేవీలు నిర్వహించని ఖాతాదారుల రుణాలు రెన్యూవల్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు 65 శాతం రెన్యూవల్ జరిగాయని వివరించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. 3,896 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు జిల్లాకు 18,336 టన్నులు సరఫరా అయిందని, ఇంకా 4 వేల టన్నులు రావాల్సి ఉందని చెప్పారు. ఎరువుల నిల్వలు తనిఖీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 1,024 ఎకరాలు గుర్తించామని, 203 ఎకరాల్లో పూర్తయినట్లు తెలిపారు. 458 మంది రైతులు వాటా చెల్లించారని చెప్పారు. 171 డ్రిప్ పరికరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పామాయిల్ పంట సాగుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నదని, రైతులకు అవగాహన కల్పించి పంట సాగు చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, జిల్లా ఉద్యాన వన శాఖాధికారి సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, వివిధ బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

To-Let / Rent
★ 3BHK Residence 2400 Sft. Semi Furnished as per vastu, Lift & Generator, Car Parking available for Rent @ Reddy colony near Vikas H.School, HNK. 8886996262.
KMM-12144

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony Near Kamineni Hospital, LB Nagar Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to hrsribalajiads@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నవరాత్రులకు వేళాయె..

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో మండపాలు సిద్ధం
- విగ్రహాల కొనుగోళ్లు, పూజా సామగ్రితో సందడి
- పలు చోట్ల మట్టి గణపతుల పంపిణీ

ములుగు నుంచి గణపతి విగ్రహాన్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ములుగురూరల్/ వాజేడు/ గోవిందరావుపేట/ కృష్ణకాలనీ/ కాటారం/ భూపాలపల్లి రూరల్/ మహదేవపూర్, సెప్టెంబర్ 6 : గణపతి నవరాత్రి ఉత్సవాలకు మండపాలు సిద్ధమయ్యాయి. పందిళ్లను వేసి విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దుతున్నారు. ఉత్సవ కమిటీలు గణనాథుల కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల కొనుగోలు కేంద్రాల నుంచి గణనాథులను ట్రాక్టర్లలో, ట్రాలీ ఆటోలలో తీసుకెళ్లారు. రూ.5వేల నుంచి రూ.20, 40వేల వరకు విలువ చేసే విగ్రహాలను వ్యాపారులు విక్రయించారు. శనివారం(నేడు) గ్రామాల్లోని మండపాలలో గణనాథుల విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రులు పూజలు చేయనున్నారు. వాజేడు మండలం నాగారం జడ్పీ హైస్కూల్, ఎంపీపీఎస్‌లో శుక్రవారం విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో తేజావత్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు స్వరూప్‌సింగ్, బాలాజీ పాల్గొన్నారు. భూపాలపల్లి మండలం కొంపల్లి పాఠశాలలో హెచ్ఎం బిల్ల విజయ ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి విగ్రహాలకు పూజలు చేశారు. కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి శుక్రవారం ప్రదర్శించారు. వారిని విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు అభినందించారు. సింగరేణి భూపాలపల్లి జీఎం కార్యాలయం సమీపంలో తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వరంగల్, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టగా జీఎం హబీబ్ హుస్సేన్ హాజరై పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏజీఎం రామకృష్ణారెడ్డి, డీజీఎం వీ రవికుమార్, సింగరేణి అధికారులు పోషమల్లు, మహేశ్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేశ్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జోగు బుచ్చయ్య పాల్గొన్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రజిత ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన ఏకో ఫ్రెండ్లీ మట్టి వినాయక ప్రతిమలకు పూజలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోవిందరావుపేటలో మండపాల ఏర్పాటులో..

భూపాలపల్లిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న జీఎం

టర్కీ కాన్ఫరెన్స్‌కు ఏటూరునాగారం వాసి

భాస్కర్

ఏటూరునాగారం, సెప్టెంబర్ 6 : టర్కీలోని బిల్గి యూనివర్సిటీ ఇస్తాంబుల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సామాజిక ఉద్యమాలపై సెమినార్ ఇవ్వడానికి రాష్ట్రం నుంచి దేశం తరపున పాల్గొన్న ఎంపెల్లి భాస్కర్ ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన వాడు కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపెల్లి ముత్తయ్య-సరోజల కుమారుడు ఎంపెల్లి భాస్కర్ ఎన్నో ఒడిదుడుకులు ఎ దుర్కొంటూ చదువుకున్నాడు. హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. హర్యానా రాష్ట్రంలోని రిషీహుడ్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. కాగా, టర్కీలో నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్‌లో భారతదేశం నుంచి వక్తగా పాల్గొనే అవకాశం దక్కడంపై బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

యాదగిరిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉత్తమ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

గణపురం, సెప్టెంబర్ 6 : విద్యా శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి అవార్డులు అందుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీనారాయణ హైస్కూల్ ప్రిన్సిపాల్ అనిశెట్టి స్రవంతి, ప్రోబెల్ మోడల్ ఉన్నత పాఠశాల డైరెక్టర్, సోషల్ స్టడీస్ టీచర్ ల్యాదల్ల యాదగిరి గౌడ్‌ను ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ, డీఈవో రాజేందర్ వారిని అభినందించి సన్మానించారు. వారిని ఎంఈవో కొడెపాక రఘుపతి, జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడుత సాంబయ్య యాదవ్, ఎంజీఎం కరస్పాండెంట్ గ్యాదంగి సతీశ్ అభినందించారు.

మహేశ్‌కుమార్‌గౌడ్ ఎంపికపై హర్షం

యాదగిరిగౌడ్

గోవిందరావుపేట, సెప్టెంబర్ 6 : టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా బీసీల బడుగు నేత బీ మహేశ్‌కుమార్‌గౌడ్ నియామకంపై తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరిగౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న బీసీలను గుర్తించి గౌడ కులస్తులకు పీసీసీ పదవి అప్పగించడంపై సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో బీసీలకు మరిన్ని పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని ఆయన సీఎంను కోరారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

పలిమెల, సెప్టెంబర్ 6: మండలంలోని ముకునూరు గ్రామానికి చెందిన కుమురం రామలక్ష్మి 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. వివరాలిలా ఉన్నాయి.. రామలక్ష్మికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కాల్‌కు చేశారు. ఈఎన్‌టీ సుధాకర్, పైలట్ చంద్రయ్య మహదేవపూర్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో వాహనాన్ని నిలిపి డెలివరి చేయగా బిడ్డకు జన్మనిచ్చింది. చాకచక్యంగా వ్యవహరించిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

వంద క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 6 : అక్రమంగా తరలిస్తున్న 100క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నరేశ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన మేకల శివకృష్ణ డీసీఎం వాహనంలో పీడీఎస్ బియ్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్నాడు. భూపాలపల్లి పట్టణంలోని బాంబుల గడ్డ సమీపంలో ఎస్సై సుధాకర్ నేతృత్వంలో తనిఖీలు చేస్తుండగా డీసీఎంలో 100క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి శివకృష్ణను అదుపులోకి తీసుకొని విచారించారు. రేగొండ మండలం జోగయ్యపల్లి గ్రామానికి చెందిన మిడిమీల దేవేందర్ తన ఓనరని, ఇద్దరం కలిసి మహారాష్ట్రలో పీడీఎస్ బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు అంగీకరించినట్లు చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

చిట్యాలలో 69 క్వింటాళ్లు పట్టివేత

చిట్యాల : రెండు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని జడలపేట, ఒడితల గ్రామాల మధ్య వాహనాలను తనిఖీ చేస్తుండగా జమ్మికుంట మండలం కోరపల్లి నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 69క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకొని డ్రైవర్లు నూనె సదానందం, కానుగుల నరేశ్‌లపై కేసు నమోదు చేశామన్నారు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి : కలెక్టర్

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్

ములుగురూరల్, సెప్టెంబర్ 6 : కాలుష్యాన్ని నియంత్రిస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేందుకు వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించాలని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. బాలసదనంలోని చిన్నారులకు, రెడ్ క్రాస్ సభ్యులకు వేర్వేరుగా కలెక్టర్ తన చాంబర్‌లో మట్టి వినాయక విగ్రహాలను అందజేసి మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలతో ఏర్పడే కాలుష్యంతో జబ్బుల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా, ఇతర అధికారులు ఉన్నారు. అదేవిధంగా ములుగు ప్రభుత్వ పాఠశాలో ఆర్యబట్ట సైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మట్టి గణపతి విగ్రహాల తయారు చేయించారు. అనంతరం హెచ్ఎం పిట్టల మల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. దీంతోపాటు జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు.

విధులకు సక్రమంగా హాజరు కావాలి : కలెక్టర్

ములుగురూరల్, సెప్టెంబర్ 6 : ములుగు జిల్లాలో ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ వైద్యులు సక్రమంగా విధులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోన తన చాంబర్‌లో కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ, నేషనల్ హెల్త్ మిషన్‌లో నిర్వహిస్తున్న కారక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ప్రబలుతున్న డెంగీ, మలేరియా కేసుల వివరాలతోపాటు అసంక్రమిత వ్యాధులపై సంబంధిత ప్రోగ్రాం అధికారులు డాక్టర్ భవ్యశ్రీ, డాక్టర్ పవన్‌లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ డెంగీ, మలేరియా కేసుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి వ్యాధి ఏ ప్రాంతంలో ఎక్కువగా నమోదు అవుతుందనే విషయాన్ని విశ్లేషించాలని అన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య, వైద్యాధికారులు విపిన్‌కుమార్, శ్రీకాంత్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలి : ఏఎస్పీ

మాట్లాడుతున్న ఏఎస్పీ బోనాల కిషన్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 6 : గణేశ్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసుకొని సహకరించాలని జిల్లా అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకుంటే భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు విగ్రహాలను ఏర్పాటు చేసే ముందు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, ఏదైనా కంప్యూటర్, మొబైల్‌లో https://policeport al.tsp olice.gov.in/index.htm ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మండపాల కొరకు విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరుగకుండా నాణ్యమైన వైరును ఉపయోగించాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, డిజేను ఏర్పాటు చేయొద్దన్నారు. సమావేశంలో డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేశ్ కుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

చిట్యాల(మొగుళ్లపల్లి), సెప్టెంబర్ 06 : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొగుళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గుండెల్లి రాజయ్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. అనారోగ్య రీత్యా ఆయన హైదరాబాద్‌లో ప్రశంసా పత్రాన్ని అందుకోడానికి హాజరు కాలేదు. ఆయన తరపున ఉన్నత పాఠశాల హెచ్ఎం పింగిలి విజయపాల్‌రెడ్డి సత్కారాన్ని స్వీకరించారు. ఈ మేరకు రాజయ్యను ఆయన స్వగృహంలో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సత్కారం మెమెంటో, ప్రశంసాపత్రం, నగదు పారితోషికాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు నరసింహాస్వామి, ప్రవీణ్, వెంకన్న, సురేందర్, రవీందర్, విజయభాస్కర్, భాగ్యశ్రీ, లలిత తదితరులు పాల్గొని అభినందించారు.

చట్టాలను అమలు చేయాలి

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 6 : ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ గోండ్వాన సంక్షేమ పరిషత్ సభ్యులు శుక్రవారం తహసీల్దార్ లక్ష్మీరాజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో కోరారు.

లారీ డ్రైవర్ల ధర్నా

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 6 : సూరవీడు గ్రామంలోని ఇసుక ర్యాంపు వద్ద లారీలలో ఇసుకను త్వరితగతిన లోడ్ చేయాలని డిమాండ్ చేస్తూ లారీ డ్రైవర్లు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. దీంతో రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. లారీ డ్రైవర్లు మాట్లాడుతూ ఇసుక క్వారీలో లోడింగ్ కోసం డీడీలు తీసుకొని ర్యాంపు వద్దకు వచ్చి నాలుగు రోజులు దాటినా క్వారీ నిర్వాహకులు నాలుగు రోజులుగా లోడింగ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దీంతో నాలుగు రోజులుగా ఇక్కడే పడిగాలుపు కాయాల్సి వస్తుందని ఆవేదనను వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు లోడింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వాజేడులో ప్రైవేట్ ల్యాబ్‌లు, క్లినిక్‌ల తనిఖీ

వాజేడు, సెప్టెంబర్ 6 : ఏజెన్సీలో విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్‌లు, పరిమితికి మించి ఆర్ఎంపీల వైద్యంపై 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ఆగస్టు 30న ''మంచం పట్టిన మన్యం'' శీర్షికన వెలువడిన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో కోరం క్రాంతికుమార్ స్థానిక వైద్యబృందంతో కలిసి వాజేడు, జగన్నాథపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న ల్యాబ్, ఆర్ఎంపీ క్లినిక్‌లను శుక్రవారం సందర్శించారు. జగన్నాథపురంలో నిర్వహిస్తున్న ప్రణయ్ రక్త పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనుమతి పత్రాలు చూపకపోవడంతోపాటు ధరల పట్టికలు పెట్టకపోవడంతో నిర్వాహకుడిని హెచ్చరించారు. వారంలో మళ్లీ తనిఖీ చేస్తామని, అనుమతి పత్రాలు చూపకపోతే క్లినిక్‌ను సీజ్ చేస్తామన్నారు. పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. యాంటిబైటిక్ ఇంజక్షన్లు, సెలైన్లు పెట్టొద్దని నిర్వాహకులు ఉదయభాస్కర్‌కు సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ధర్మవరం గ్రామంలో నిర్వహిస్తున్న అమ్మల్యాబ్‌తో పాటు ఆర్ఎంపీ క్లినిక్ సందర్శించి అనుమతిపత్రాలు పరిశీలించారు. రోగులకు సెలైన్ పెట్టడం గమనించి హెచ్చరించారు. పరిధి దాటి వైద్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మరోసారి తనిఖీలో ఇదే జరిగితే సీజ్ చేస్తామన్నారు. ల్యాబ్‌కు అనుమతులు సైతం లేకపోవడంపై నిర్వాహకుడిని మందలించారు. మరో క్లినిక్‌కు వెళ్లగా మూసి ఉన్నట్లు వైద్యాధికారి రహీల్ తెలిపాడు. పేరూరు పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాలను సందర్శించి ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని గుర్తించి పారబోయించారు. కార్యక్రమంలో పేరూరు వైద్యాధికారి రహీల్, సబ్‌యూనిట్ అధికారి వాసం నర్సింహారావు, హెల్త్‌సూపర్‌వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కోరం శేఖర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

ప్రణయ్ రక్త పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న క్రాంతికుమార్

అధికారుల తీరుపై విమర్శలు

అనుమతులు లేకుండా ల్యాబ్‌లను, క్లినిక్‌లను నిర్వహిస్తున్నా కేవలం నిర్వాహకులను డిప్యూటీ డీఎంహెచ్‌వో కోరం క్రాంతికుమార్ హెచ్చరించి వదిలేయడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా పలు మెడికల్ షాపులు సైతం ఫార్మాసిస్టు లేకుండానే నిర్వహిస్తున్నా పట్టించుకోలేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్

కృష్ణకాలనీ/ భూపాలపల్లి రూరల్ : కాటారం సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మయాంక్‌సింగ్ శుక్రవారం సాయంత్రం జిల్లా కోర్టు ఆవరణలో ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబును, కలెక్టరేట్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి మొక్కలు అందజేశారు.

ఉద్యోగులు విరాళాలు ఇవ్వడం హర్షణీయం

ములుగురూరల్, సెప్టెంబర్ 6 : ఆపద సమయాల్లో ఆదుకోవడం తమవంతు బాధ్యత అని, వరద బాధితులకు రూ.130కోట్లను ఉద్యోగుల ద్వారా విరాళం ఇవ్వడం హర్షణీయమని ములుగు జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ పోలు రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జేఏసీ చైర్మన్